BHARATH SAMACHAR DIGITAL

26, అక్టోబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: కోహిర్ మండల విద్యాధికారి ఎండీ.జాకీర్ హుస్సేన్ ఎంపీపీస్ మర్రి, ఎంపీపీస్ గుర్జువాడ, GPS గుర్జువాడ, ఎంపీపీస్ రాజనెల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, SA1 పరీక్షా సెంటర్లు, మధ్యాహ్న భోజనం పథకం, పాఠశాల పరిశుభ్రత, తల్లిదండ్రుల సమావేశాలు పరిశీలించారు. బాగా చదివే విద్యార్థులు, కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి, పాఠశాల అభివృద్ధికి సూచనలు అందించారు.

మరిన్ని కథనాలు:

> అంగన్వాడి టీచర్లను సన్మానించిన కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

© 2025 Bharath Samachar